ఆదిత్యలో ముగిసిన వర్క్‌షాపు

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాపు విజ్ఞానదాయకంగా ముగిసింది. ఈ వర్క్‌షాప్‌కు క్రిఫి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి రిసోర్స్ పర్సన్స్‌గా కొమ్ముల స్వామి సంతోష్, అడపా సుష్మిత, ప్రసాంత్ కుమార్ సనబోయిన వ్యవహరించారు. ఈ వర్క్‌షాప్‌లో వివిధ విభాగాల హెడ్ ఆఫ్ డిపార్‌మెంట్స్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్-అకాడెమిక్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ మాకినీడి రాజాబాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.సుష్మా పాల్గొన్నారు.

బాదుడే బాదుడు



- రూ.150 నుంచి 300 పైనే విద్యుత్ బిల్లుల భారం
- ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో అదనపు వసూళ్లు
- గగ్గోలు పెడుతున్న వినియోగదారులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గొల్లప్రోలు నగర పంచాయతీకి చెందిన గ్రంధిపాక గవర్రాజు ఒక రేకుల షెడ్డులో నివాసం ఉంటున్నాడు. రెండు లైట్లు, ఒక ఫ్యాను ఉండగా ఈనెలలో రూ.599 కరెంటు బిల్లు వచ్చింది. అందులో వాడుకున్న కరెంటుకు రూ.456. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజి కాస్ట్ అడ్జస్ట్‌మెంట్(ఎఫ్‌పిపిసిఎ) పేరుతో రూ.143 అదనంగా చెల్లించాల్సి రావడంతో గగ్గోలు పెడుతున్నాడు. ఇలా అనేకమందికి రూ.150 నుంచి మొదలు కొని రూ.300 పైనే అదనపు బాదుడు తప్పడం లేదు. ఇప్పటికే పెరిగిన ధరలతో నానా ఇబ్బందులు పడుతున్న తరుణంలో అదనపు విద్యుత్ భారాలు మోపుతున కూటమి ప్రభుత్వం తీరుపై అనేకమంది వినియోగదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కేటగిరి-1లో డొమెస్టిక్ కనెక్షన్లు 15,78,599, కేటగిరి-2లో కమర్షియల్ 1,77,440 కనెక్షన్లు, కేటగిరి-3లో పరిశ్రమలకు 6,395, కేటగిరిలో-4లో కుటీర పరిశ్రమలు, వీధి దీపాలకు 36,476, కేటగిరి-5లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 58,454, హెచ్‌డి సర్వీసులు 1165 మొత్తంగా సుమారు 18.58 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున భారాలు మోపగా ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గతేడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జూన్‌లో రూ.70.31 కోట్లు భారం పడింది. ఇలా కొన్ని నెలల పాటు అదనపు వడ్డన విధించారు. ఇదే బాటలో కూటమి సర్కారు కూడా నడుస్తుండడంతో వినియోగదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అధికారంలోకొచ్చిన 6 నెలలకే ప్రజలకు భారీ షాక్ ఇస్తుంది. గతంలో వైసిపి ప్రభుత్వం పలుమార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందంటూ దుమ్మెత్తిపోసిన చంద్రబాబు, పవన్ అదే విధానాలను అవలంబిస్తుండడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డిసెంబరులో బిల్లులు మోత చూసి సామాన్యులు లబోదిబోమంటున్నారు. 2014-19లో ఐదేళ్లు తాము విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, కాని జగన్ అధికారంలోకొచ్చిన తర్వాత 8 సార్లు పెంచారని చంద్రబాబు, జనసేన అధినేత పవన్ ఎన్నికల సమయంలో పలుమార్లు ఆరోపించారు. ఇప్పుడు వారు అధికారంలోకొచ్చిన తర్వాత భారం మోపుతుండడం ఎంత వరకు సమంజసం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ఇదేం బాదుడ్రా బాబూ' అంటూ ప్రశ్నిస్తున్నారు.

వాడకం తగ్గింది... బిల్లు పెరిగింది..

మేము ఆర్యాపురంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాం. ప్రతి నెలా 210 నుంచి 230 యూనిట్లు విద్యుత్ వినియోగిస్తున్నాం. గత నెల వరకూ కరెంటు బిల్లు రూ.1000లోపు వచ్చేది. ఈ నెల రూ.1,239 బిల్లు వచ్చింది. గత నెలతో పోల్చితే విద్యుత్ వినియోగం పెరగలేదు. అయినప్పటికీ బిల్లు మాత్రం తగ్గలేదు.

- బి. రాజేశ్వరి, ఆర్యాపురం, రాజమండ్రి

ఒక లైటు, ఫ్యానుకు రూ.660 బిల్లు

ఒక చిన్న గదిలో నివాసం ఉంటున్నాం ఒక లైటు ఒక ఫ్యాను వినియోగిస్తున్నప్పటికీ అధిక మొత్తంలో బిల్లు వస్తుంది. గత నెలలో రూ.451 బిల్లు రాగా ఇప్పుడు రూ.660 వచ్చింది. మే నెల నుంచి బిల్లులు పెరుగుతూ వస్తున్నాయి. ఇలాగైతే ఎలా బతకాలి?

- కందా అపర్ణశ్రీ, గృహిణి, పిఠాపురం

ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం

సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీలు అంటూ ఏవేవో పేర్లు పెడుతూ అదనంగా వసూలు చేస్తున్నారు. ఎప్పుడో వాడుకున్న కరెంటుకు అప్పుడే బిల్లులు చెల్లించాము. ఇప్పుడు మళ్లీ సర్దుబాటు అంటూ వసూలు చేయడం తగదు.. ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. ఇక వచ్చే నెల విద్యుత్ బిల్లులు ఎలా ఉంటాయో మరి. ఈ విద్యుత్ బిల్లులు చెల్లించాలంటే మధ్య తరగతి కుటుంబాల జీవితాలు తారుమారవ్వడం ఖాయం.

- కె.మణి, గృహిణి, అగ్రహారం, పిఠాపురం

సామాన్యులపై భారాలు తగదు

ఇప్పటికే నిత్యావసర సరుకులు, గ్యాస్, పెట్రోలు, ఆయిల్ ధరలు పెరిగడంతో కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. ఇప్పుడు విద్యుత్ బిల్లుల భారం గుదిబండగా తయారైంది. కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలు తగ్గించకపోతే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదు.

- శ్రీనివాస్, వినియోగదారుడు పెద్దాపురం

ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించాలి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 9న జరిగే టీచర్స్ ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు కార్యక్రమం పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని ఎఆర్‌ఒ, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అనుసరించాల్సిన విధానం, ప్రాథమిక దశ ఓట్ల లెక్కింపు, డీటెయిల్డ్ కౌంటింగ్, రిజెక్టెడ్, డౌట్ ఫుల్ ఓట్లు, కౌంటింగ్ ఏజెంట్లు, వంటి ఇతర అంశాలపై కౌంటింగ్ పరిశీలకులు, సూపర్‌వైజర్లు ఓట్ల లెక్కింపు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల నియోజకవర్గం సంబంధించిన పోలింగ్ ప్రక్రియ జరిగిందన్నారు. ఈ పోలింగ్ ప్రక్రియలో 15,490 ఓట్లు నమోదు అయ్యాయని అన్నారు. బ్యాలెట్ బాక్స్‌లను జెఎన్‌టియుకెలోని డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్‌లో భద్రపరచడం జరిగిందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సోమవారం ఉదయం 8 గంటల నుంచే ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. 14 టేబుల్స్‌పై 9 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని వివరించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు దృష్టిలో పెట్టుకుని ఓట్ల లెక్కింపులో ఎటువంటి గందరగోళ పరిస్థితులు నెలకొనకుండా లెక్కింపు ప్రక్రియ అంతా పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. తొలి దశలో ప్రాథమిక ఓట్లు లెక్కింపు పూర్తయిన అనంతరం డీటెయిల్డ్ కౌంటింగ్ జరుగుతుందని వివరించారు. లెక్కింపు ప్రక్రియలో అనుసరించాల్సిన విధానం, ప్రాథమిక దశ ఓట్ల లెక్కింపు, డీటెయిల్డ్ కౌంటింగ్, రిజెక్టెడ్, డౌట్ ఫుల్ ఓట్లు, కౌంటింగ్ ఏజెంట్లు విధులు వంటి ఇతర అంశాలపై కెఎస్‌ఇజెడ్ ఎస్‌డిసి రామలక్ష్మి, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ అబ్జర్వర్లు, సూపర్‌వైజర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి ఎం.జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభయారణ్యాన్ని సందర్శించిన అటవీ సిబ్బంది

ప్రజాశక్తి - తాళ్లరేవు

అభయారణ్యాన్ని సందర్శించిన అకాడెమీ సిబ్బంది

ఎపి ఫారెస్ట్ అకాడమికి చెందిన ఎఫ్‌ఎస్‌ఒ, ఎఫ్‌బిఒల బృందం శనివారం కోరంగి అభయారణ్యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కోరంగి ఫారెస్ట్ రేంజ్ ఎస్-ఎస్‌ఆర్. వరప్రసాద్ మడ అడవుల విశిష్టత, పక్షుల ప్రాముఖ్యత, సిబిఇటి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అకాడమీ నుంచి డిప్యూటీ డిఎఫ్‌ఒ టి.శ్రీనివాసరావు, ఎఫ్‌ఆర్‌ఒ డి.లలితకుమారి, ఎఫ్‌ఎస్‌ఒలు ఎస్.వీరభద్రరావు, సిద్దార్థ్, ఎఫ్‌బిఒలు మహేష్, గోపీ నాగేంద్రకుమార్, సుభాని, ధనుంజయరావు, మధు, సంధ్యారాణి, ధనలక్ష్మి, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

సాయుధ దళాలకు అండగా నిలుద్దాం...

ప్రజాశక్తి - కాకినాడ

స్కాన్ చేసి విరాళాన్ని ఇస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

దేశం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడే సాయుధ దళాల ప్రతినిధులకు అండగా నిలుద్దామని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని కలెక్టర్ ప్రారంభించారు. తన వంతుగా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఆయన విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సైనికులు, యుద్ధ వితంతువులు సంక్షేమం కోసం ఫ్లాగ్ డే సందర్భంగా మనం అందించే విరాళాలు ఒక మంచి కార్యక్రమం కోసం సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందన్నారు. సాయుధ దళాలు కోసం ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలన్నారు. విరాళాలు అందచేసే వ్యక్తులు, సంస్థలు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిల్లా పరిషత్ శాఖ, కాకినాడ బ్రాంచ్‌లోని ఖాతా సంఖ్య 62064 060623 ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్0020974 నేరుగా జమ చేయవచ్చునని తెలిపారు. ఈ విరాళాలు అందచేసే వారికి ఆదాయం పన్ను నుంచి మినహాయింపులు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కెప్టెన్ డాక్టర్ పి.సత్యప్రసాద్, ఉమ్మడి జిల్లా రిటైర్డ్ సైనిక ఉద్యోగులు పాల్గొన్నారు.

స్పందించకుంటే ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు నేత దువ్వా శేషబాబ్జి

ప్రభుత్వం, యాజమాన్యం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి హెచ్చరించారు. మండలం లోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన ఆందోళన శనివారం నాటికి 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కార్మికులు 22 రోజులుగా పోరాడుతున్న ప్రజాప్రతినిధులు గానీ, అధికారులనుంచి గానీ ఎటువంటి హామీ ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం కొత్త పరిశ్రమ లను తీసుకొస్తున్నామని ఎంతో ఆర్భాటంగా ప్రకటిస్తుందని, ఆచరణలో ఉన్న పరిశ్రమలు మూసివేయడం తగదన్నారు. 409 మంది కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే ఫ్యాక్టరీ తెరిపించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో సాంసంగ్ కార్మికులు పోరాటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా వచ్చి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా కార్మికులు పోరాడి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. సాంసంగ్ కార్మికులు సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, కార్మికులు అనిశెట్టి వీరబాబు, సిహెచ్. గోవిందు, ధర్మాజీ, ఆది, రామదుర్గ, ఎస్.జయలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలకి సౌండ్ సిస్టం బహూకరణ

ప్రజాశక్తి - కాకినాడ

పాఠశాలకు సౌండ్ సిస్టంను అందిస్తున్న విద్యార్థిని

స్థానిక రమణయ్యపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన 2023-24 సంవత్సర పూర్వ విద్యార్థి జి.భవిత రూ.15 వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాఠశాలకి బహూకరించారు. పూర్వ విద్యార్థి జి.భవితకు పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

వల్లభస్వామికి రూ.1.75లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

మండలం తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.1,75,966 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,11,640, అన్నదాన విరాళాల ద్వారా రూ.40,656, కేశఖండన ద్వారా రూ.6,720, తులాభారం ద్వారా రూ.600, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.16,350 వెరసి రూ.1,75,966 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

'తప్పులన్నీ చంద్రబాబు ప్రభుత్వంలోనే'

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కురసాల కన్నబాబు

కెఎస్‌ఇజెడ్ విషయంలో తప్పులన్నీ చంద్రబాబు ప్రభుత్వంలోనే జరిగాయని మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, దాడిశెట్టి రాజా, మాజీ ఎంపి వంగా గీత ఆరోపించారు. శనివారం రమణయ్యపేటలోని కురసాల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ వైసిపి ప్రభుత్వం ఎంతమంచి చేసినా ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 2003లో పరిశ్రమల ఏర్పాటుకు చంద్రబాబు కొంత భూమి సేకరించారని, రాజశేఖర్ రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు సుమారు 10 వేల ఎకరాలు లక్ష్యంగా భూ సేకరణ చేపట్టారని తెలిపారు. 8,150 ఎకరాల విస్తీర్ణంతో సెజ్ ఏర్పాటైందని, దీనిని జిఎంఆర్ తీసుకుందని, 2015లో మా భూమి మేము సాగుచేసుకుంటాము అంటూ రైతులు పోరాటం మొదలు పెట్టారని, 2018 లో జనసేన కూడా రైతులకు మద్దతుగా నిలిచిందన్నారు. 1,598 ఎకరాలతో పాటు 70 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా జిఎంఆర్‌కు చంద్రబాబు ప్రభుత్వం ఉచితంగా ధారాదత్తం చేసిందన్నారు. 2015 -16 సమయంలో ఎకరం రూ.9 లక్షల విలువచేసే భూమిని చంద్రబాబు 3 లక్షలకు జిఎంఆర్‌కు ఇవ్వడం సబబేనా అని ప్రశ్నించారు. 2003లో చంద్రబాబు తన బినామీ కెవి.రావు ద్వారా సెజ్‌కు అంకురార్పణ చేసారని, సెజ్‌కు మొట్టమొదట భూమి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తి అప్పటి స్థానిక ఎంఎల్ఎ యనమల రామకృష్ణుడు అని, కాకినాడ సెజ్ ద్వారా యనమల రామకృష్ణుడు చాలా లబ్ధి పొందారని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే సెజ్‌ను రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల దగ్గర ఉన్న మిగిలిన భూమిని కూడా ఇవ్వాలని వారిపై కేసులు పెట్టారని అన్నారు. ఇప్పుడు మళ్ళీ సెజ్‌పై దుష్ప్రచారం చేయడంపై అనుమానం కల్గుతుందన్నారు.

గ్రామాల్లో సిసి రోడ్లకు మహర్దశ

ప్రజాశక్తి - సామర్లకోట

సిసి రోడ్డుని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

పల్లె పండుగ పేరిట గ్రామాల్లో నిర్మిస్తున్న సిసి రోడ్లతో గ్రామాలకు మహర్దశ రానుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం మండలంలో వేట్లపాలెం గ్రామంలో చల్లాయమ్మపేటకు వెళ్లేందుకు నిర్మించిన సిసి రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర భవిష్యత్తు భద్రంగా ఉంటుందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు గుమ్మళ్ల రామకృష్ణ, పాల్గొన్నారు.

వైసిపికి 'అడపా' రాజీనామా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పార్థసారధి

వైసిపి మండల అధ్యక్ష పదవితోపాటు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు అడపా పార్థసారధి తెలిపారు. ఈ మేరకు ఆయన పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి తన రాజీనామా పత్రాన్ని పోస్ట్ ద్వారా పంపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తన వ్యక్తిగత సమస్యలతో పార్టీని వీడుతున్నట్టు తెలిపారు. పార్థసారథి పార్టీని వీడడంతో అదేదారిలో మరికొంతమంది వైసిపిని వీడే అవకాశాలు కన్పిస్తున్నాయి. లింగంపర్తి గ్రామానికి చెందిన పార్థసారథి పార్టీని వీడడంతో పార్టీలో ఎన్ని మార్పులు వస్తాయోనని పలువురు చర్చించుకుంటున్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న తల్లీదండ్రులకు పలు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోటలో పర్యటించిన జడ్‌పి సిఇఒ లక్ష్మణరావు

కరపలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

కరప మండలంలోని అరట్లకట్ట గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఎస్‌పి విక్రాంత్‌పాటిల్ పాల్గొన్నారు. ఎంఇఒ కె.బుల్లికృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు ఎస్‌పి సూచించారు. సైబర్ నారాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ నిరోధానికై డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటున్న విద్యార్థులు పలు నినాదాలతో ముద్రించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ చైతన్య కృష్ణ, ఎంపిడిఒ ఎం.అనుపమ, ఎస్‌ఎంసి ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట** మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సదస్సులు జరిగాయి. స్థానిక జడ్‌పి బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో జడ్‌పి సిఇఒ వివిఎస్. లక్ష్మణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోట మండలంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అన్నారు. స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో డిఇఒ పి.రమేష్, సిఎంఒ చామంతి నాగేశ్వరరావు, ఉండూరు జడ్‌పి హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో ఆర్‌జెడి జి.నాగమణి పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండల పరిధిలోని 79 ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో డిఇఒ పి.రమేష్ పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ ఇ.ప్రభాకర్‌శర్మ, ఎంఇఒ చౌదరి, హెచ్ఎం బిజె.రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పులిమేరు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కుడా ఛైర్మన్ తుమ్మల బాబు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** మండలంలో వివిధ పాఠశాలల్లో జరుగుతున్న మెగా పేరెంట్ మీట్‌లను డిఇఒ పి.రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బి.అబ్బాయి, వివిధ పాఠశాలల ఎస్‌ఎంసి ఛైర్మన్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎస్‌ఎంసి ఛైర్మన్ జి.సాయినాథ్‌కుమార్, హెచ్ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు పి.లక్ష్మీప్రసన్న, తల్లీదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కాజులూరు** మండలంలో వివిధ పాఠశాలల్లో పేరెంట్ సమావేసాలు జరిగాయి. గొల్లపాలెం, కాజులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశాల్లో ఎంఇఒ జాన్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పంపన కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, తల్లీదండ్రులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండల వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ సదస్సులు జరిగాయి. పటవల జడ్‌పి హైస్కూల్లో హెచ్ఎం కాశీ విశ్వనాథం అధ్యక్షతన ముగ్గుల పోటీ, టగ్ ఆఫ్ వార్ ఆటలను ఎంపీపీ రాయుడు సునీత, ఎస్‌ఎంసి ఛైర్మన్ మేడిశెట్టి శివప్రసాద్ ప్రారంభించారు. పలు పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. **రౌతులపూడి** మండలంలోని అన్ని పాఠశాలలోను తల్లిదండ్రుల సమావేశాలు జరిగాయి. ఆయా పాఠశాలలో జరిగిన సమావేశాల్లో సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు. పలు పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. **గండేపల్లి** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. పలు కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపిడిఒ నాతి బుజ్జి, ఎంఇఒ కెహెచ్.నాయక్ పాల్గొన్నారు. మల్లేపల్లిలో జరిగిన సమావేశంలో డిఇఒ పి.రమేష్ పాల్గొన్నారు. గండేపల్లిలో జరిగిన సమావేశంలో ఎస్ఐ శివనాగు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. **గొల్లప్రోలు** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఒ కె.స్వప్న, ఎంఇఒలు నాయుడు వెంకటేశ్వరరావు, బిశివప్రసాద్ మాట్లాడారు. **జగ్గంపేట** మండలంలోని 47 పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సదస్సులు జరిగాయి. స్థానిక కోనేటి వీధిలో ఉన్న ఎంపిపి పాఠశాలలో జరిగిన సమావేశంలో డిఇఒ పి.రమేష్ పాల్గొన్నారు. ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గురుకుల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో డిఎస్‌పి శ్రీహరిరాజు పాల్గొని మాట్లాడారు. సైబర్ క్రైమ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఇఒలు ఆర్.స్వామి, సుబ్రహ్మణ్యం, స్థానిక సిఐ వైఆర్‌కె. శ్రీనివాస్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **శంఖవరం** మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు జరిగాయి. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో ఎస్‌ఎంసి ఛైర్మన్ అనూష, ఎంఇఒలు ఎంవి. రమణ, గోవిందు, ప్రిన్సిపల్ బాలామణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ ఛైర్మన్ ధనలక్ష్మి, ఎఎస్ఒ రాంబాబు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

దాడి చేశాడని మేనమామపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సైకిల్ విషయంపై మేనమామ తనపై దాడి చేసినట్లు మేనల్లుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని శనివారం పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. నగర పంచాయతీ పరిధిలోని మల్లాయిపాలెం జంగావారిపేటకు చెందిన పండు శ్రీనివాసరావు అతని మేనమామ చెయ్యేరు పంచాయతీ పరిధిలోని జయంతివారిపుంతకు చెందిన గుత్తాల కుటుంబరావు వద్ద శుక్రవారం సైకిల్ తీసుకున్నాడు. అయితే ఆరోజు సైకిల్ తిరిగి ఇవ్వకపోవడంతో సైకిల్ ఏదని శ్రీనివాసరావును అతని మేనమామ కుటుంబరావు నిలదీశాడు. దీంతో మేనల్లుడు అయిన శ్రీనివాసరావు సరైన సమాధానం చెప్పలేదు. దీంతో మేనల్లుడు శ్రీనివాసరావుపై మేనమామ కుటుంబరావు దుర్భాషలాడి కత్తితో దాడికి పాల్పడ్డాడు. తనకు మేనమామ నుండి రక్షణ కల్పించాలని మేనల్లుడు శ్రీనివాసరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు ఎస్‌ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక తాటిపర్తి పుంత రోడ్డు జంక్షన్ వద్ద శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లప్రోలు గ్రామం దేవి నగరంకు చెందిన చేదులూరి పద్మరాజు(58) కూలి పనికి సైకిల్‌పై వెళ్తుండగా పిఠాపురం వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. స్థానికులు క్షతగాత్రుడిని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే అతడు మృతి చెంది నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

21.9 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్

ప్రజాశక్తి - కోరుకొండ

ఎరువులు, విత్తన దుకాణాలలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి ఎం.స్నేహిత హెచ్చరించారు. కోరుకొండ మండలం గాడాల లక్ష్మీగణేష్ ట్రేడర్స్ ఫెర్టిలైజర్స్ షాపులో వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి స్నేహిత శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎనిమిది రకాల ఎరువులలో వ్యత్యాసాలు ఉంటడంతో షాపు యజమానిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. 21.9 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసినట్లు తెలిపారు. న్యూట్రియంట్ బ్యాగ్‌పై అమ్మకం ధర లేకపోవడంతో లీగల్ మెట్రాలజీ అధికారులు 40 బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. షాపులో సీజ్ చేసిన ఎరువుల విలువ రూ.5.28 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ డిఎస్‌పి పి.తాతారావు, తహశీల్దార్ విజయ్ కుమార్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని ఐసిపిఎస్ జిల్లా అధికారి సిహెచ్.వెంకట్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక డెన్నిస్ బచ్చు ప్రభుత్వ బాలికొండ పాఠశాలలో తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల బాలికల చదువుకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు. బాలికల శరీర ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. సామాజిక వెనుకబాటు తనానికి నిదర్శనంగా ఉన్న బాల్య వివాహాలు పూర్తిగా నిరోధించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ సదస్సులో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సిహెచ్. వెంకటలక్ష్మి, ఎ.చంద్రకళ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అరుణోదయ సభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - జగ్గంపేట

ఈ నెల 14, 15 తేదీల్లో హైదరబాద్‌లో జరగనున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 వసంతాల సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం రామవరం శివారు రంగవల్లి నగర్‌లో 50 వసంతాల సభ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ సభలో కవులు, కళాకారులు, విద్యార్థి, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - తాళ్లరేవు, పెద్దాపురం

ఈనెల 11వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ మండలంలోని 13 రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ పి. త్రినాధరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 11న చొల్లంగి, చొల్లంగిపేట, 12న జి.వేమవరం, 13న పటవల, 17న కోరంగి, 18న ఇంజరం, 19న పి.మల్లవరం, 20న నీలపల్లి, 21న సుంకరపాలెం, 24న పిల్లంక, 26న లచ్చిపాలెం, 27న ఉప్పంగల, 28న పోలేకుర్రు గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తామన్నారు. పెద్దాపురం మండల పరిధిలో ఈ నెల 10 నుంచి 27 వరకూ రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ 10న గోరింట, వడ్లమూరు, 11న పులిమేరు, దివిలి, 12న చదలాడ, చంద్రమాంపల్లి, 13న తిరుపతి, తాటిపర్తి, 17న ఉలిమేశ్వరం, జె.తిమ్మాపురం, 18న కట్టమూరు, మరలావ, 19న కాండ్రకోట, సిరివాడ, 20న గుడివాడ, ఆర్‌బి.పట్నం, 21న వడ్లమూరు, చిన్నబ్రహ్మాదేవం, 24న ఆనూరు, జి.రాగంపేట, 27న పట్టణ పరిధిలోని 14 సచివాలయాలలో సభలు జరుగుతాయని అన్నారు.

చైర్మన్ పదవికి రాజీనామా

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయ భూపాలపట్నం జడ్‌పి హైస్కూల్ ఎస్‌ఎంసి చైర్మన్ పదవికి మన్యం చిన్న శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎంసి చైర్మన్‌గా ఎంపికైనప్పుడు రాజకీయాలకు అతీతంగా స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రమాణం చేశానన్నారు. ఇక్కడ వాతావరణం అందుకు విరుద్ధంగా ఉండటంతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

ప్రజలకు షాక్‌ల మీద షాక్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రజలకు కూటమి సర్కారు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తోంది. విద్యుత్ ఛార్జీలు పెంచి శీతాకాలంలోనూ చెమటలు పట్టిస్తోంది. నవంబర్‌లో సర్దు'పోటు'తో మొదలైన బాదుడు ఇప్పుడు ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ పేరుతో అదనపు వసూళ్లకు పాల్పడుతూ సామాన్యులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ఒక వైపు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, మరోవైపు ట్రూ అప్ ఛార్జీల బాదుడు వెరసి పేదల జేబును గుల్ల చేస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ వారంలో ప్రాంతాలవారీగా జారీ చేసిన విద్యుత్ బిల్లులు వినియోగదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రతి వినియోగదారునికీ రూ.150 నుంచి రూ.300 వరకూ ఈ నెల అదనపు భారం పడింది. యూనిట్‌కు 60 పైసల వరకూ భారం పడటంతో ఈ దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్షరాలా నెలకు రూ.28 కోట్లకు పైగా వినియోగదారులపై భారం పడింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలతో గత వైసిపి ప్రభుత్వం పలు మార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన విషయం విదితమే. దీంతో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంది. ఫలితంగా 2024 ఎన్నికల్లో ఫలితాలు తలకిందులై అధికారానికి దూరమైంది. అయితే ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా విద్యుత్ ఛార్జీలు పెంచబోమని వీలైతే తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని కూటమి నేతలు హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి భిన్నమైన విధానాలను అవలంబిస్తున్నారు. తాజాగా ట్రూ అప్ చార్జీల బాదుడుకు తెరలేపారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వ్యాపార, వాణిజ్య సంస్థలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు జరుగుతోంది. జనవరి నుంచి మరో ట్రూ అప్ విధించేందుకు సైతం రంగం సిద్ధమవడంతో వినియోగదారులలో ఆందోళన వ్యక్తమవుతోంది.

తేలని పోర్టు పంచాయితీ

కాకినాడ యాంకరేజీ పోర్టు పంచాయితీ ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. కాకినాడ పోర్టు కేంద్రంగా నడుస్తున్న పేదల బియ్యం అక్రమ రవాణాకు జిల్లా కలెక్టరు అడ్డుకట్ట వేశారు. ఆ మరుసటి రోజే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి మనోహర్‌తో కలిసి రంగంలోకి దిగారు. బోటు ప్రయాణాలు, బోట్ సీజ్, స్మగ్లింగ్ వంటి వ్యాఖ్యలతో వాతావరణాన్ని మరింత హీటెక్కించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం లేపాయి. మరోపక్క పోర్టు ప్రతిష్టను దెబ్బ తీయడం వల్ల పోర్టులో కార్యకలాపాలు సైతం తగ్గిపోయాయి. పోర్టుపై ఆరోపణలో ఇప్పటికే కొన్ని నౌకలు తమ కార్యకలాపాలను విశాఖ, గుజరాత్ తదితర పోర్టులకు బదలాయించాయి. ఈ నేపథ్యంలో పోర్టు భవితవ్యం, పోర్టు కార్మికుల భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. పోర్టును రాజకీయాల్లో లాగడం తగదని, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి తప్ప పోర్టు ప్రతిష్టను దెబ్బ తీసి కార్యకలాపాలను నిర్వీర్యం చేసే కుట్రలు తగదని కార్మిక సంఘాలు గొంతెత్తాయి. తాజాగా కాకినాడలో కార్మిక, ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి పోర్టును ఐక్యంగా కాపాడుకుంటామని, అవరమైనే ఐక్య పోరాటానికి దిగుతామని తీర్మానించాయి. అక్రమ రవాణాను సాకుగా చూపించి రేషన్ సరఫరాకు ప్రత్యామ్నాయంగా నగదు బదిలీ విధానాన్ని ప్రవేశ పెట్టే ప్రయత్నం కూడా ఇందులో దాగుందని కార్మిక సంఘాలు అంటున్నాయి. గతంలోనూ ఎన్‌డిఎ ప్రభుత్వం నగదు బదిలీ విధానానికి తెర తీయడంతో చట్టసభల్లోనూ, ప్రజాక్షేత్రంలోనూ ప్రతిఘటన ఎదురవడంతో ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో మరో సారి నగదు బదిలీకి జరుగుతున్న కసరత్తును అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు, ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

ప్రశాంతంగా ఎంఎల్‌సి ఎన్నికలు

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగింది. రికార్డు స్థాయిలో 92 శాతానికి పైగా ఉపాధ్యాయలు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో గత నెల రోజులుగా ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఓటర్ల తీర్పు బ్యాలెట్ బాక్స్‌లో నిక్షిప్తం కావటంతో అభ్యర్థులు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

కొండ దిగని కూరగాయలు

కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. గత రెండు నెలలుగా ధరలు ఆకాశాన్నంటుతున్న విషయం విదితమే. కార్తీక మాసం ముగిసినా ధరలలో మార్పు లేకపోవడంతో కొనుగోలుదారులలో ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలో కూరగాయల సాగు లేకపోవడం, ఇటీవల తుపాను కారణంగా కురిసిన వర్షాల నేపథ్యంలో సాగు పూర్తిగా దెబ్బతింది. ఈ నేపథ్యంలో టమోటా కేజీ రూ.70 ఉల్లి రూ.80, వంకాయ, బీర వంటి రకాలు కేజీ రూ.50 పైమాటే. ములక్కాయ రూ.15కు చేరింది. వెల్లుల్లి కేజీ రూ.400 మార్కు దిగనంటోంది. క్యాలీఫ్లవర్ రూ.30 కాగా క్యాబేజీ కేజీ రూ.40కి చేరుకుంది. మరో వైపు కోడి గుడ్డు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రిటైర్ మార్కెట్లో ఒకొక్క గుడ్డు ధర రూ.7 చొప్పున విక్రయాలు సాగుతున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం లేక గత కొన్నేళ్లు పౌల్ట్రీ రంగం కుదేలైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఏటా రైతుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. దీంతో డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా లేకపోవటంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

బాస్కెట్‌బాల్ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - పెదపూడి

క్రీడాకారులకు కిట్లు అందిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

మండలంలోని జి. మామిడాడ జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల్లో గొల్లలవామిండాడ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా ఉమెన్ జట్టకు మూడురోజులుపాటు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంపిటిసి సభ్యుడు తమలంపూడి శివరామారెడ్డి సమకూర్చిన బాస్కెట్‌బాల్ కిట్లును మెన్, ఉమెన్ రెండు జట్లుకు అందజేశారు. ఈ కార్యమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.చక్రవర్తి పాల్గొని మాట్లాడారు. జి.మామిడాడ గ్రామంలో క్రీడలకు మంచి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. స్థానిక బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుగూరి గౌరీ శంకరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మణిక్యాలరావు, పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాస్, అసోసియేషన్ కార్యదర్శి చిర్ల వెంకటకృష్ణారెడ్డి, కోశాధికారి ద్వారంపూడి యువరాజారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ అప్పారెడ్డి, సురారెడ్డి, గంగిరెడ్డి, పప్పు శ్రీనివాసారెడ్డి, తాడి వీర్రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

19న వర్గీకరణకు వ్యతిరేకంగా సదస్సు

ప్రజాశక్తి - రౌతులపూడి

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 19వ తేదీన అమరావతిలో సదస్సును నిర్వహిస్తున్నామని, ఆ సదస్సును విజయవంతం చేయాలని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వాటిలోమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. శనివారం రౌతులపూడిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎస్‌సి వర్గీకరణ పేరుతో దళితులను అణిచివేయడానికి కుట్రలు సాగిస్తున్నారని అన్నారు. దళితులను విభజించే ప్రయత్నం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇనకోటి కిరణ్, కర్రి రమేష్, పులి రాజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

'కష్టాల్లో ఉన్న బాధితులను ఆదుకుంటా'

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

కష్టాల్లో ఉన్న బాధితులను ఆదుకుంటానని వైసిపి నాయకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మండలంలోని రాచపల్లి గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా సిలికోటి రాజబాబు భార్య వీరలక్ష్మి గత కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆమెను కలిసి ఆయన పరామర్శించారు. రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ఆరోగ్యశ్రీ వర్తించేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బంకు శ్రీను, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, నానిపల్లి చంటి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పాండవుల మెట్ట వద్ద ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ 33/కె.వి లైన్‌పై మరమ్మతు పనులు కారణంగా నేటి ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎవిఎస్‌డిఎస్.ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలో 11 కెవి హౌసింగ్ కాలనీ ఫీడర్స్‌పై ఉన్న ఇండస్ట్రియల్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - సామర్లకోట

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ మల్లిబాబు

ఈ నెల 10వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకూ నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ చేపట్టిన రీ సర్వేలో వచ్చిన అర్జీలు, తాజాగా వచ్చే ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించే దిశగా చూడాలని అన్నారు. కుంటి సాకులు చెబుతూ అర్జీదారులను సభల్లో ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. ప్రతి సమస్యను జవాబుదారీగా తీసుకుని పని చేయాలని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రధానంగా రీ సర్వేల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కె.పద్మజ, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

నలుగురికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కరప

నగదును అందిస్తున్న శ్రీనివాసరావు

రిటైర్డ్ చీఫ్ లేబర్ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నలుగురికి ఆర్థిక సాయాన్ని శనివారం అందించారు. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు విజ్ఞప్తితో కొత్తపేట వీధికి చెందిన దేవు బాబురావుకు రూ.10 వేలు, మెరకవీధికి చెందిన ఉప్పలపాటి వెంకన్నబాబుకి రూ.5 వేలు, పంచాయతీలో ఉండే రెడ్డి పోతురాజుకు రూ.10 వేలు, మెరక వీధికి చెందిన గొల్లపల్లి నరసింహామూర్తికి రూ.10 వేలను వి.శ్రీనివాసరావు అందజేశారు. ఆర్థిక సాయం అందుకున్న బాధితులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

'పేదల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యం'

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గిరిబాబును కలిసిన గ్రామస్తులు

పేదల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యమని ప్రత్తి పాడు నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం ప్రత్తిపాడు మండలం ఏలూరు, రౌతులపూడి మండలం ములగపూడి గ్రామాలకు చెందిన పలువురు ముద్రగడ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యాయని అన్నారు. మాయమాటలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. గ్రామాల్లో వైసిపిని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు.

ఘనంగా షష్టి మహోత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోటలో ఎంఎల్‌ఎకు చిత్రపటాలు అందిస్తున్న నిర్వాహకులు

సామర్లకోట మండలంలోని జి.మేడపాడు గ్రామంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని శనివారం ప్రతిష్ఠించారు. ద్వారపూడి అయ్యప్పస్వామి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్‌ఎల్. కనకరాజు నేతృత్వంలో సుబ్రహ్మణ్య స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి, గ్రామ పెద్దలు మోరంపూడి రంగనాయకులు, విగ్రహ శిల్పి మెల్లూరి సత్యనారాయణ, భవన నిర్మాణ మేస్త్రీ తమ్మనబోయిన చినబాబులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ సంకల్పకర్త నూకిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. **కరప** మండలంలోని వివిధ గ్రామాల్లో సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గొర్రిపూడి గ్రామంలో జరిగిన ఉత్సవాల్లో ఎంఎల్‌ఎ పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ పాల్గొన్నారు. కరప, వేలంగి ఆలయాల వద్ద యాత్రికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. షష్టి ఉత్సవాల్లో మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్తిబాబు దంపతులు, గండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండల పరిధిలో శనివారం సుబ్బారాయుడి షష్టి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చదలాడ సుబ్బారాయుడు ఆలయం వద్ద పలు సాంస్కృతిక కళారూపాలు నిర్వహించారు. జి.రాగంపేట, గోరంట గ్రామాల్లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చిన్నరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి పూజలు చేశారు.

పాలు, బిస్కెట్ల పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

మండలం పెదబ్రహ్మాదేవం శారద రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో షష్టి సందర్భంగా చంటి పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు ఉచితంగా పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో గత 36 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు 500 లీటర్ల పాలు సేకరించి 3000 మందికి పాలు, బిస్కెట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్, ఆచంట సత్యనారాయణ, నువ్వుల వెంకట్రాజు, తోట వెంకటరమణ, తోటకూర దుర్గాలక్ష్మి, శ్రీనివాస్, తోటకూర శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రత్తిపాడు : ప్రత్తిపాడు సర్కిల్ కార్యాలయాన్ని ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తనిఖీ చేశారు. శనివారం ఆయన స్టేషన్‌ను సందర్శించి సిబ్బందికి తగుసూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీహరిరాజు, సిఐ సూర్య అప్పారావు, ఎస్‌ఐ లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

పెద్దాపురం : పట్టణ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టినట్లు ఎస్‌ఐ వి.మౌనిక అన్నారు. శనివారం ఆమె పట్టణంలోని మెయిన్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలో ట్రాఫిక్‌కు ఎక్కువ ఇబ్బందులు ఉన్నాయన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పలు చర్యలు చేపట్టామన్నారు. ప్రధాన రహదారిలో సెంటర్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సెంటర్ పార్కింగ్‌లోనే ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా షాపులు వద్ద వాహనాలు పార్కింగ్ చేయరాదన్నారు.

పాస్ పోర్ట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం, దిండి గ్రామానికి చెందిన చింతా సత్య వరప్రసాద్ S/o సూర్యప్రకాష్ రావుకు చెందిన **J 9920414** నెంబరు గల పాస్ పోర్ట్ పడిపోయినది. ది.**11-11-2024** తేదీన ఇంటి వద్ద నుండి రావులపాలెం వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

చింతా సత్య వరప్రసాద్
S/o సూర్యప్రకాష్ రావు ,D.No.2-188
దిండి గ్రామం, మలికిపురం మండలం
సెల్:9550123421

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.178/2018

Between:-
1. గంటిపల్లి రాఘవమ్మ(డైడ్)
2. కానెమ్(గంటిపల్లి) భ్రమరాంబ

...వాదులు

And

1. అల్లిపల్లి నూకరత్న విజయ కుమారి వగైరా ...ప్రతి వాదులు

3వ ప్రతివాది

శ్రీమతి పుట్టా(గంటిపల్లి) రమ భర్త వెంకట హరి కిషోర్, డోర్.నెం. 48-4-22/10, గోగుదానయ్యపేట, జగన్నాధపురం, కాకినాడ-2

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక EVADE చేసినందున సమన్లు పేపరు ప్రకటన ద్వారా ఇమ్మని శ్రీ కోర్టు వారు ఆర్డర్ చేసియున్నారు. వాయిదా ది.**20-12-2024** సంవత్సరం తేదికి వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు అనగా **20-12-2024** తేదీన మీరు ఆరోజు ఉదయం 10.30ని॥లకు మీరు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గానిపై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఏమైన అభ్యంతరములు వున్న యెడల మనవి చేసుకొనవలెను. లేనిచో పై దావామీ పరోక్షమందు తీర్మానింపబడునని మీకు తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
ఉప్పులూరి రామారావు
కాకినాడ అడ్వకేట్,కాకినాడ
ది.02-12-2024 సెల్:9949045514

IN THE COURT OF THE 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA
F.D.P. No.16/2024 in O.S. No.99/2022

Between:
Dwarampudi Annapurna ...Petitioner/Plaintiff
and
Tadi Sowjanya Lahari & another ...Respondents/Defendants

To: Respondent:
R1: Tadi Sowjanya Lahari, D/o. Venkata Ramakrishna Reddy, aged 24 years, D.No. 6-23, Bhavanarayanapuram, Sarpavaram, Kakinada Rural, Kakinada Dist.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**27-12-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై ఫైనల్ డిక్రీ పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్. కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్, కాకినాడ
సెల్: 9849715132

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.832/2022 in O.S.No.178/2018

Between:-
1. గంటిపల్లి రాఘవమ్మ(డైడ్)
2. కానెమ్(గంటిపల్లి) భ్రమరాంబ

...పిటిషనర్లు/వాదులు

And

1. అల్లిపల్లి నూకరత్న విజయ కుమారి వగైరా

...రెస్పాండెంట్లు/ప్రతి వాదులు

2వ రెస్పాండెంటు,2వ ప్రతివాది

శ్రీమతి వరిపిల్లి(గంటిపల్లి)అమ్మాజి భర్త వెంకటేశ్వరరావు, డోర్.నెం. 48-4-16, గోగుదానయ్యపేట, జగన్నాధపురం, కాకినాడ-2

3వ రెస్పాండెంటు,3వ ప్రతివాది

శ్రీమతి పుట్టా (గంటిపల్లి) రమ భర్త వెంకట హరికిషోర్, డోర్.నెం. 48-4-22/10, గోగుదానయ్యపేట, జగన్నాధపురం, కాకినాడ-2

పై నెంబర్ పిటిషనులో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను, మీరు తీసుకొనక కాలయాపన చేయుచు వచ్చుచున్నారు. అందుచే శ్రీ కోర్టు వారు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా ఇమ్మని ఆర్డర్ చేసియున్నారు. వాయిదా ది. **20-12-2024** సంవత్సరం తేదికి వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు అనగా **20-12-2024** తేదీన ఉదయం గం10.30ని॥లకు మీరు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఏమైనా అభ్యంతరములు వున్న యెడల మనవి చేసుకొని వలెను. లేనిచో పై పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానింపబడునని మీకు తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
ఉప్పులూరి రామారావు
కాకినాడ అడ్వకేట్,కాకినాడ
ది.02-12-2024 సెల్:9949045514

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో:కొత్తపేట
I.A.27/2024,O.S.11/2023

Between:-
కొవ్వూరి వీర్రెడ్డి వగైరా ...వాదులు
మరియు
కొవ్వూరి సుబ్బిరెడ్డి వగైరా ... ప్రతివాదులు
To
(R6) కొవ్వూరి శ్రీనివాస రెడ్డి S/o వెంకట రెడ్డి, వయస్సు 44, హిందూ, వ్యాపారం, D/o.1-73/6, తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
(R8) కొవ్వూరి ఈశ్వర రెడ్డి S/o సుబ్బిరెడ్డి, వయస్సు 56, హిందూ, వ్యాపారం, D/o.73-7-Q6/2, నారాయణపురం, రాజమహేంద్రవరం.

నోటీసు

మీకు పై గ్రంథములో ఎన్ని పర్యాయములు సమన్లు పంపినప్పటికి మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.**18-12-2024** తారీఖున ఉదయం గం.**10-30** నిమిషములకు స్వయముగాగాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకొవలసినది. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.Sarma
Advocate,Kothapeta
Cell:984956708

గ్రామ పంచాయితీ కార్యాలయం, తాళ్ళరేవు
బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయునది ఏమనగా, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు గ్రామ పంచాయితీ ఏరియాలోని సర్వే నెంబర్ : 405-2A, 405-2B, ల నందు గల ఎ 2.54 సెంట్లును కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి పూర్వానుమతి లేకుండా పంచాయితీ కి 10% సామాజిక స్థలం వదిలి పెట్టకుండా, పంచాయితీ కి మరియు ప్రభుత్వము వారికి చెల్లించవలసిన లే-అవుట్ ఫీజులు వగైరాలు చెల్లించకుండా మరియు ప్రాథమిక సౌకర్యాలు అయిన రోడ్‌లు, డ్రెయిన్‌లు, విద్యుత్ వగైరాలు ఏర్పాటు చేయకుండా ఏ విధమైన నియమ నిబంధనలు పాటించకుండా అనధికారికంగా ఇండ్ల స్థలములుగా విభజించి అమ్మకములు చేయుట మరియు కొనుగోలు చేయుట చట్ట ప్రకారము నేరమైయున్నవి. ఇది పూర్తిగా అనధికార లే-అవుట్ అయి ఉన్నది. కావున అటువంటి స్థలముల యందు భవన నిర్మాణములు చేసుకొనుటకు తాళ్ళరేవు గ్రామ పంచాయితీ నుండి ఏ విధమైన అనుమతులు మంజూరు చేయబడవనియు మరియు అనధికారకంగా ఇండ్ల స్థలములుగా విభజించుచున్న సంబందిత వ్యక్తుల పైన మరియు అనధికార కట్టడముల నిర్మాణము చేయువారి పైన చట్టపరమైన క్రిమినల్ చర్యలు చేపట్టి అందులకు అయ్యే నష్టం బాద్యుల నుండి రాబట్టు బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సం/- **పంచాయితీ కార్యదర్శి**
తేది: 03-12-2024 గ్రామ పంచాయితీ - తాళ్ళరేవు

PUBLIC NOTICE

Notice is hereby given on behalf of my client, Smt. **Shaik Husunara**, W/o. Shri Shaik Alla Bakshu, aged 38 years, residing at D.No.58-2-63, Maridammapeta, Jagannaickpur, Kakinada Urban, Kakinada Dist., A.P.

This notice is being issued to inform the general public and concerned authorities that my client Smt. Shaik Husunara, is the mother of Ms. Shaik Najma, who completed her Class X education at St. Joseph's Convent School, Kakinada in the year 2024. The Council for the **Indian School Certificate Examinations (CISCE)**, New Delhi has issued a Pass Certificate bearing No.TW 30008971 and a Statement of Marks under **Unique ID: 8220976** for her daughter.

It has come to our attention that, in both the afore-mentioned documents, my client's name has been incorrectly recorded as **Sk. Aseena** instead of her correct and full name **Shaik Husunara**.

Through this Public Notice, my client seeks to rectify this error and the correct name of my client is declared to be **Shaik Husunara**. Accordingly, the necessary corrections are requested to be made in her daughter's academic records, inclduing the Pass Certificate and Statement of Marks issued by the CISCE.

Any person or entity who may have any objection to the correction of my client's name as **Shaik Husunara** in the above mentioned records is hereby requested to submit such objections in writing to the undersigned within seven (7) days from the date of publication of this notice. In the absence of any objections received within the said period, my client shall proceed to take the necessary steps to correct the records, and no claims or objections will be entertained thereafter.

KARRA VENU, Advocate
Kakinada D.No.6-3-30, Dantuvari Street
Dt.06-12-2024 Kakinada, Cell: 9849548272

St.John's College Of Education,
Rajamahendravaram, East Godavari District
(Affiliated to Adikavi Nannaya University, Approved by NCTE) Recognized by Govt., of A.P.

ADMISSION INTO B.ED. "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. Course Under Management Quota & Spot Admissions for the Academic year 2024-2025

College Status : Non Minority
Intake : 50

COLLEGE VACANCY POSITION

Category A Left over Seats (Spot) : 33 + 5 (EWS)
Category B Seats Management Quota : 12

Eligibility - Bachelor Degree or P.G. with 50% marks for OC and 40% for BC, SC, ST With or Without Ed.CET-2024

Photo Copies : SSC, Intermetiate Marks, Degree or P.G Marks lists. O.Ds, Study Certificates (10th to Degree) and Caste Certificate, TC should be submitted to the college office by Personally between 10.00 A.M. to 4.00 P.M. or before 13-12-2024.

Contact : 93939 39789
93939 39678
Secretary & Correspondent
Date : 07-12-2024

మహారాజ శ్రీ డోన్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
యస్.ఓ.పి. నెం. 1/2024

కురువ పద్మావతి మరియు ఇతరులు. ...అర్జీదారులు
-ఎదురి-
కురువ నరసయ్య మరియు ఇతరులు.
...రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంట్ కు నోటీసులు

న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, కేరాఫ్ నాన్ సూట్ చైల్డ్ క్లెయిమ్ హబ్-కాకినాడ,మూడవ ఫ్లోర్, డోర్. నెంబర్.2-1-19, సుభద్ర ఆర్కేడ్, భానుగుడి జంక్షన్, కాకినాడ.

పై నెంబర్ యస్. ఓ. పి లో అర్జీదారులు, మొదటి అర్జీదారు భర్త అలాగే 2,3,4అర్జీదారుల తండ్రి అయిన కురువ సూర్య నరసింహ చనిపోయినందున ఇతని వారసులు అయినా అర్జీదారులు మేమే వారసులమని వారసత్వ సర్టిఫికెట్ ఇప్పించమని పై కోర్టులో అర్జీ దాఖలు చేసినారు. అలాగే తమ భర్త/తండ్రిగారి పేరు పైన అర్జీ లో షెడ్యూల్ లో కనబరిచిన న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ,జి.పి.ఎ పాలసీ అమౌంటును అర్జీదారుల పేరుపైన మార్చవలసిందిగా కోరుతూ హైకోర్టులో అర్జీ దాఖలు చేసినారు.ఇందులో 3వ రెస్పాండెంట్ అయిన మీకు ఏమైనా ఆక్షేపణ ఉన్న యెడల 18-12- 2024 వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుసుకొనవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును

"కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"

వాయిదా : 18-12-2024

Y. Randeep Kumar Reddy,
G. BharathKumar,
అర్జీదారుల తరపు అడ్వకేట్లు,
కర్నూలు.